జులై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్..




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

10 రోజుల్లోనే గాంధీ, ఉస్మానియా భవనాలకు శంకుస్థాపన : మంత్రి దామోదర




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 185 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- మంగళవారం 02 జూలై 2024


# గవర్నర్ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):**మంత్రివర్గ విస్తరణపై సందడి కొనసాగుతుండగా, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సోమవారం ఇక్కడ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిశారు. అయితే రానున్న బడ్జెట్ సమావేశాలతోపాటు ఇతర అంశాలపై చర్చించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు అధికారులు తెలిపారు.బడ్జెట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్న కొత్త బిల్లులపై కూడా ముఖ్యమంత్రి చర్చించినట్లు సమాచారం. ఇది కాకుండా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై కూడా చర్చించినట్లు వర్గాలు తెలిపాయి, మంత్రివర్గ విస్తరణపై చర్చ జరిగిందా లేదా అనేది వెల్లడించలేదు. ముఖ్యమంత్రి గత వారం ఢిల్లీకి వెళ్లి మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ నాయకత్వంతో చర్చించారని, ఐదు నుంచి ఆరుగురు మంత్రుల పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం.ఎమ్మెల్సీల విషయానికొస్తే.. గవర్నర్ కోటా కింద తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా కాంగ్రెస్ నామినేట్ చేసిన ఎం.కోదండరామ్ రెడ్డి, అమర్ అలీఖాన్‌ల నామినేషన్‌ను ఈ ఏడాది మార్చి ప్రారంభంలో హైకోర్టు రద్దు చేసింది. సౌందరరాజన్ ఆదేశాలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కె సత్యనారాయణల నామినేషన్లను తిరస్కరిస్తూ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. అనే అంశంపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు సమాచారం. దీంతో పాటు ఈ ఏడాది జూన్ 2న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ నిలిచిపోవడంతో పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపైనా చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# స్పీకర్‌పై రాహుల్ ఆరోపణలు.. మండిపడ్డ అధికార పక్షం



**ఢిల్లీ,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు సమావేశాల్లో భాగంగా లోక్‌సభ స్పీకర్, విపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య వాడీవేడీ సంభాషణ కొనసాగింది. స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపే సమయంలో తనతో ఠీవీగా వ్యవహరించిన స్పీకర్..ప్రధాని మోదీ ముందు వంగి నమస్కరించారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలపై అధికార పక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేపింది. ఇదే సమయంలో స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. పెద్ద వాళ్లకు నమస్కరించే సంప్రదాయాన్ని మాత్రమే కొనసాగించానని స్పష్టం చేశారు.“లోక్‌సభ అధినేత మీరు. మీ మాటలే ఇక్కడ శిరోధార్యం. మీరు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు చెబుతున్న సమయంలో ఓ విషయం గమనించా. నేను కరచాలనం చేసినప్పుడు ఒకమాదిరిగా, ప్రధానమంత్రితో చేతులు కలిపినప్పుడు మరోలా కనిపించారు” అని రాహుల్ గాంధీ మాట్లాడారు. దీంతో అధికార పక్షం నుంచి తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తమైంది. ఇది సభాపతిపై ఆరోపణలు చేయడమేనని మండిపడింది.దీనిపై స్పీకర్ మాట్లాడుతూ.. “ ప్రధానమంత్రి సభాపక్షనేత. పెద్ద వాళ్లను గౌరవించడం అనే సంప్రదాయాన్ని మాత్రమే నేను పాటించాను. వ్యక్తిగత, ప్రజాజీవితంలోనూ ఇలాగే వ్యవహరిస్తా. పెద్దవాళ్లకు నమస్కరించడం, అందర్నీ ఒకేవిధంగా చూడడం నేర్చుకున్నా” అని ఓం బిర్లా స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ స్పందిస్తూ.. మీకంటే పెద్దవాళ్లు సభలో ఎవరూ లేరని, సభలో అందరూ మిమ్మల్ని గౌరవించాల్సిందేనని అన్నారు.



# హైకోర్టులో కెసిఆర్‌కు ఎదురుదెబ్బ

**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెచంద్రశేఖర్ రావు హైకోర్టులో ఎదురు దెబ్బతగిలింది. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని వేసిన రిటి పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ కెసిఆర్ తన పిటిషన్‌లో వివరించారు. కెసిఆర్ తరుపు న్యాయవాదులతో హైకోర్టు విభేదించింది. విద్యుత్ కమిషన్ విచారణను కొనిసాగించాలని ధర్మాసనం తెలిపింది.

# తెలంగాణ మహాలక్ష్మిలకు ఫ్రీ బస్సు స్మార్ట్ కార్డులు




**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా సర్కారు చర్యలు తీసుకుం టోంది. రేవంత్ సర్కార్ ఇప్పటికే ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.అందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ మరో ఆలోచనకు శ్రీ కారం చుట్టింది.. ఉచిత ప్రయాణం లబ్ధిదారు లకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారు లకు ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు రానుంది. ఇప్పటి వరకు వివిధ వర్గాల కు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకంకు సంబంధించిన స్మార్ట్ కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్గా మార్చేం దుకు ప్రయత్నాలు సాగు తున్నాయి.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సీఎం కేజ్రీవాల్..




**ఢిల్లీ,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను సీబీఐ అరెస్టు చేయడం, రిమాండ్కు పంపడాన్ని సవాల్ చేస్తూ సీఎం కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ కేసులో తిహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ను సీబీఐ అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా 3రోజుల రిమాండ్ విధించింది. అయితే విచారణకు మరో 14 రోజులు కావాలని సీబీఐ కోరడంతో జుడీషియల్ కస్టడీని జులై 12 వరకు కోర్టు పొడిగించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ సీఎం మరోసారి హైకోర్టును ఆశ్రయించారు.

# హింసను హిందూ ధర్మంతో ముడిపెట్టడం సరికాదు

**ఢిల్లీ,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** హిందుత్వంపై లోక్‌సభలో వాడీవేడి చర్చ జరిగింది. హిందూ సమాజం అంటే ఆర్ఎస్ఎస్, బీజేపీ మాత్రమే కాదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడంపై.. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. హింసను హిందూ ధర్మం తో ముడిపెట్టడం సరికాదని అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాకే రాహుల్ ప్రసంగించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. రాహుల్ తన ప్రసంగంతో దేశ ప్రజలను భయానికి గురిచేశారని అమిత్ షా ధ్వజమెత్తారు.



# కవితకు బిగ్ షాక్.. బెయిల్ నిరాకరణ

**ఢిల్లీ,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ కవితకు మరోసారి బిగ్ షాక్ తగిలింది. మద్యం పాలసీ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ, ఈడీ కేసుల్లో ఆమెకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. తనకు బెయిల్ ఇవ్వాలంటూ కవిత ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారించిన న్యాయస్థానం.. కవిత పటిషన్‌ను తిరస్కరిస్తూ.. బెయిల్‌కు నిరాకరించింది. ఈ ఏడాది మార్చిలో లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవిత.. ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే.అయితే కవిత ఇంతకుముందు బెయిల్ కోసం రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేసింది. కానీ ఆమె బెయిల్ దరఖాస్తులను కొట్టివేస్తూ మే 6న కోర్టు బెయిల్ ఇవ్వలేదు. దీంతో ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కవిత.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. లిక్కర్ కేసులో 50మంది నిందితుల్లో కవిత ఒక్కరే మహిళ అని.. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని బెయిల్ ఇవ్వాలని కవిత తరఫు న్యాయవాది కోర్టును కోరారు. కవిత తరఫు న్యాయవాది వాదనతో సహా.. సీబీఐ, ఈడీ వాదనలు విన్న కోర్టు జులై 1కి తీర్పును రిజర్వు చేసింది. చివరికిఢిల్లీ హైకోర్టుకూడాబెయిల్ నిరాకరించడంతో కవితకు మరోసారి ఎదురుదెబ్బ తగినట్లైంది.



# జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి పోయి ఆత్మహత్య చేసుకుంటాడు..

**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజకీయాల్లో హత్యాలుండవు, ఆత్మహత్యలే ఉంటాయి.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూడా కాంగ్రెస్ పార్టీలో పోయి ఆత్మహత్య చేసుకున్నాడంటూ కేటీఆర్ పేర్కొన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో నేను, కవిత వచ్చి గల్లీ గల్లీలో తిరిగి మన అభ్యర్థులను గెలిపించుకొని సంజయ్ను జగిత్యాల నుండి తరిమికొడుదామని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నువ్వు మొగోడివైతే.. నీకు దమ్ముంటే తీసుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేపించి.. ఎన్నికలకు రా అంటూ గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన సవాల్ చేశారు.ఓట్లతోని కొట్టి ఆ ఆరుగురిని శాశ్వతంగా రాజీకీయ సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటదన్నారు కేటీఆర్. జగిత్యాలను జిల్లా చేసింది మెడికల్ కాలేజీ తీసుకువచ్చింది కేసీఆర్ అని అలాంటి జిల్లాను మెడికల్ కాలేజీని రద్దు చేస్తామన్న పార్టీలోకి సంజయ్ కుమార్ వెళ్ళాడని ఆగ్రహించారు. సొంత ప్రయోజనాలు నాలుగు డబ్బులు సంపాదించుకునేందుకే పార్టీ మారాడు సంజయ్ అంటూ నిప్పులు చెరిగారు. జగిత్యాల ఎమ్మెల్యే బండగట్టుకుని బాయిల దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆగ్రహించారు కేటీఆర్.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు



**చిట్యాల, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జయశంకర్ జల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ని మర్యాద పూర్వకంగా కలిసిన చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, మూల శంకర్ గౌడ్, SC సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవిందర్, దూడపాక సంపత్ తదితరులు కలిశారు.

## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్..



**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.ఆయన అంతకుముందు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు. ప్రకాశ్ ముదిరాజ్ వరంగల్ జిల్లాకు చెందిన నాయకుడు. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు బండ ప్రకాశ్ ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జులై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్..

**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):**నీట్ 2024 నిర్వహణపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పేపర్ లీక్ అయిందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. పేపర్ లీకైనట్లు బీహార్ పోలీసులు గుర్తించారు.నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో 20 మంది నిందితులను బీహార్‌లోని పాట్నాలోని బీర్ జైలులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆదివారం విచారించింది. వీరిలో 13 మంది నిందితులను బీహార్ పోలీసు ఆర్థిక నేరాల విభాగం (ఈఓయూ) అరెస్టు చేయగా, ఏడుగురు సీబీఐ రిమాండ్‌లో ఉన్నారు.13 మంది నిందితులను ప్రశ్నించేందుకు సీబీఐ ప్రత్యేక అనుమతి కోరింది. 13 మందిలో, ఆరుగురు పరీక్షా మాఫియాలో భాగం కాగా, నలుగురు అభ్యర్థులు మరియు ముగ్గురు తల్లిదండ్రులు ఉన్నారు. సీబీఐ రిమాండ్‌లో ఉన్నవారిలో ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎహ్సానుల్ హక్, వైస్ ప్రిన్సిపాల్ ఇంతియాజ్ ఆలమ్‌తో పాటు దినపత్రికకు చెందిన ఒక జర్నలిస్టును ఏజెన్సీ ప్రశ్నించింది. ప్రశ్నాపత్రాలను తారుమారు చేశారన్న ఆరోపణలపై వారిని జార?ండ్‌లోని హజారీబాగ్ నుంచి పాట్నాకు తీసుకొచ్చారు.మరోవైపు నీట్ పేపర్ లీక్ పై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. నీట్ 2024 రద్దు చేయాలని దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. నీట్ పరీక్ష కేంద్రం తీరుకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు జులై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చాయి. విద్యాసంస్థల బంద్ ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ చెప్పారు.బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రం నిర్వాకం వల్ల లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, ఐఐటి ప్రవేశాల్లో రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కోరారు.




## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

● వరంగల్ నగర నగర ప్రజలకు గొప్ప భరోసా కల్పించినందుకు కృతజ్ఞతలు



**హనుమకొండ (ప్రతినిధి, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పర్యటనతో జిల్లా ప్రజలకు గొప్ప భరోసాను కల్పించినందుకు గాను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత వేగంగా పురోగమిస్తున్న వరంగల్ నగర ప్రగతి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నగర పురోగతికి కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సీఎం ను కోరారు. వరంగల్ మహానగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రానున్న ఐదేళ్ళలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అభివృద్ధి పనులను సమీక్షించేందుకు గాను తాను మరోసారి వరంగల్ పర్యటనకు వస్తానని సీఎం తెలిపారు. వరంగల్ పురోగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు.

## పోలేపల్లిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

● వన మహోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు ● పోలేపల్లిలో ప్రధాన సమస్యలు చెరువు మత్తడివద్ద రహదారి నిర్మాణం ● తాగునీటి వాటర్ ట్యాంక్ లో దుర్గంధం మారిన నీరు ● గ్రామం మధ్యలో ఇరుకు రోడ్ల ప్రధాన సమస్య ● బతుకమ్మ పండుగ కొరకు చెరువు వద్ద మెట్లను నిర్మించండి







**తొర్రూరు, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పోలేపల్లి గ్రామపంచాయతీ లో సోమవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఇదే రోజు వన మహోత్సవ కార్యక్రమం కావటంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటారు. పాఠశాలలో ఉన్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులను విద్యాబోధన ఎలా కొనసాగుతుందని విద్యార్థులను అడిగారు. సమీక్ష సమావేశంలో స్థానిక పార్టీ నాయకులు గ్రామస్తులు గ్రామంలో ఉన్న నెలకొని ఉన్న సమస్యలన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని ప్రధాన సమస్యలు పోలేపల్లి గ్రామం నుండి పంట పొలాలకు వెళ్లి రహదారి మధ్యలో చెరువు మత్తడి ఉండడంతో అలుగు పోసే సమయంలో ఎటు వెళ్లలేక పంట చేను దెబ్బతింటున్నాయని ఆ ప్రాంతంలో కల్వర్టు వేసి రహదారి నిర్మించాలని కోరారు. స్థానిక మహిళలు బతుకమ్మ సంబరాల అనంతరం చెరువులో బతుకమ్మలను వదిలి వేసేందుకు మెట్ల మార్గం లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని వచ్చే బతుకమ్మల సమయానికి మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో తాగునీటి కొరకు ఏర్పాటుచేసిన నిర్మించిన రెండు వాటర్ ట్యాంకులలో ట్యాంకులను శుభ్రం చేయకుండా నీరును వదలడంతో నీరంతా దుర్గంధంగా తయారు అయి దుర్వాసన వస్తుందని ఈ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసేందుకు అధికారులు పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారిందని ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్నిటిని ఒకదాని వెనుక మరొకటి పనులు చేయటం జరుగుతుందని గ్రామస్తులు కోరిన అన్ని పనులు కూడా ఒకేసారి పూర్తి కాకపోవచ్చు అని అన్నారు. గ్రామ సమస్యలపై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కారం చేసే దిశగా తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఎంపీడీవో ఎంపీటీసీ గ్రామ నాయకులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు విద్యా హక్కు ఏది? దృష్టి పెట్టని అధికారులు

● ఎన్ బిఎంఐ. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్ జిల్లా అంతట అభాసుపాలవుతున్న విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోని ప్రైవేటు పాఠశాలల రిజర్వేషన్లు విద్యాహక్కు చట్టం అమలుపై పెద్దగా దృష్టి పెట్టని అధికారులు. ఎన్.బి.ఎం.ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి రాజు రాథోడ్ పిసిడబ్ల్యూ న్యూస్ తో మాట్లాడుతు విద్య హక్కు చట్టాల అమలులో పాలకుల చిత్తశుద్ధి లోపంతో పేదలకు కనీస హక్కులు అందకుండా పోతున్నాయి. సామాన్యుడి కష్టాలు కష్టాలుగానే మిగిలిపోతున్నాయి. వేలకు వేలు ఫీజు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొన లేని పేద పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం 2009లో విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయించాలి. చట్టం అమల్లోకి వచ్చి సుమారు 17 ఏళ్లు గడుస్తున్న మచ్చుకు కూడా అమలు కావడం లేదు. సుప్రీంకోర్టు సైతం అదే తీర్పు ఇచ్చింది. అయినా చట్టం అమలుకు నోచు కోవడం లేదు. పేద విద్యార్థికి ప్రైవేటు విద్య అందని ద్రాక్షగానే మిగిలి పోతుంది. విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నా, విద్యాహక్కు చట్టం అమలు విషయంలో మాత్రం పెద్దగా పట్టిం చుకోవడం లేదనేది తల్లిదండ్రుల భావన. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో ఇప్పటికే బాల, బాలికలకు వేరు వేరుగా గురుకులాలు, మోడల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నారే తప్పితే ప్రైవేటులో కేటాయించాల్సిన సీట్ల గురించి ఆలోచించడం లేదు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్వచ్ఛంద సంస్థలు, విద్యా వేతలు కోరుతున్నారు. విద్యా సంవత్సరం. ప్రారంభమైనా 25 శాతం రిజర్వేషన్లై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తప్పని సరిగా విద్య హక్కు చట్టం అమలు చేయలని, రవి రాజు రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అలుసుగా చూస్తే అంతు చూస్తా... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




**పిఠాపురం,జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిఠాపురం కృతజ్ఞత సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ సభలో ప్రసంగిస్తుండగా కొందరు కార్యకర్తలు అడ్డుపడ్డ నేపథ్యంలో వారికి సున్నితంగా వార్నింగ్ ఇచ్చారు.ప్రేమగా మాట్లాడుతున్నానని అలుసుగా తీసుకోవద్దని, అలుసుగా చుస్తే అంతు చూస్తానని హెచ్చరించారు.ఇలాంటి వారికి జగన్ లాంటి వారే కరెక్ట్ అని అన్నారు.మాట్లాడితే కొట్టే వారి దగ్గర భయంగా ఉంటారని, ప్రేమగా ఉండే తనలాంటి వారిని చులకనగా చూస్తారని అన్నారు.తనకు భయల్లేవని, తనతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు పవన్. గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, నియమాలు, ప్రోటోకాల్ పాటిస్తానని, అలుసుగా తీసుకుంటే మాత్రం సహించనని అన్నారు.గెలిచాం కదా అని తల ఎగిరేయద్దని, వైసీపీకి 11సీట్లు వచ్చినా, 1సీటు వచ్చినా వారిపై దాడులకు దిగటం కరెక్ట్ కాదని అన్నారు.వైసీపీకి 151సీట్లు ఇచ్చి కాలం పరీక్ష పెట్టిందని, వారు ఆ పరీక్షలో ఓడిపోయారని, అది జనసైనికులు పాఠంగా తీసుకోవాలని అన్నారు.తనకు వ్యక్తిగత కక్ష్యలు లేవని,తప్పు చేసినవారు చట్టానికి దొరికితే పర్యవసానాలు అనుభవిస్తారని అన్నారు.సమ్యవనం పాటించటమే జనసేనకు వైసీపీకి తేడా అని అన్నారు. జనసైనికులు క్రమశిక్షణగా ఉండాలని అన్నారు. తనకు తిట్టడానికి కూడా టైం లేదని, చాలా పని ఉందని అన్నారు.

## 10 రోజుల్లోనే గాంధీ, ఉస్మానియా భవనాలకు శంకుస్థాపన : మంత్రి దామోదర

**హైదరాబాద్,జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** 10 రోజుల్లోనే గాంధీ, ఉస్మానియా భవనాలకు శంకుస్థాపన చేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని సేవ చేయాలని డాక్టర్లకు సూచించారు.బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహ డాక్టర్స్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఐఎంఏ స్థాపనకు బీసీ రాయ్‌ఆద్యుడు. త్వరలో గాంధీ, ఉస్మానియా, కాకతీయ హాస్టవనాలకు శంకుస్థాపన చేస్తం అని తెలిపారు.2 సంవత్సరాలలో నిర్మాణాలు పూర్తిచేస్తం.ఆస్పత్రులను 24 అంతస్తులు కట్టడం ముఖ్యం కాదు. సేవలు ఎలా అందుతున్నాయన్నదే ముఖ్యమని అన్నారు. కొత్తగా 435 డాక్టర్ పోస్టులు చేస్తం.డాక్టర్లు చెప్పే ప్రతి విషయాన్ని సామాన్యులు



నమ్ముతారు. జూడాల సమస్యలు 80 శాతం పరిష్కరించాం అని అన్నారు. నీట్పరీక్షను రద్దు చేయాలా, కేంద్రం నిర్వహించాలా, రాష్ట్రాలకు ఇవ్వాలా అనేదానిపై చర్చ జరగాలి. కొత్త మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేశాం' అని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

# అభివృద్ధి నిరోధకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు..!

**హనుమకొండ ప్రతినిధి: జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి పర్యటనను ఏ మాత్రం ఓర్చుకోలేక అసహనాన్ని చేతకాని తనాన్ని వ్యక్తపర్చుతున్న బిఆర్ నాయకులు అభివృద్ధి నిరోధకులు అని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్ అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ ... హన్మకొండ జిల్లా అభివృద్ధిపై మొన్న ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అయితే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సమీక్షలు హైదరబాద్ పరిమితం చేసేవారు లేకుంటే తన ఫాం హౌస్ కే పరిమితం చేసే వారు. కాని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల వద్దకే పోవాలె, అక్కడి సమస్యలు అక్కడ ఉండి తెలుసుకోవాలనే ఉద్దేశంతో అధికారులతో సమీక్ష సమావేశం హనుమకొండలో నిర్వహించడం జరిగింది. రానున్న రోజుల్లో అభివృద్ధి ఏవిధంగా చేయాలనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అది తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులు తమ స్వంత ప్రయోజనాల కోసం నేతల మెప్పు పొందడం కోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ మాట్లాడిన దాంట్లో వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని, వారి నాయకుడు వచ్చి 25 కోట్లు, మొన్న వచ్చి 100 కోట్లు,. నిన్న వచ్చి 250 కోట్లు మంజూరు చేసారని చెబుతున్నారు. మరి మంజూరు చేస్తే కిందటి సంవత్సరం కురుసిన వర్షాలకు నగరం ఎందుకు ముంపునకు గురైంది. మరి ఆ నిధులు స్థానిక నాయకులకు, వారి పార్టీ అధినేతకు కమీషన్లకు ముట్టినందుకా..? అందుకే పనిని పక్కకు పట్టించార వారికీ వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నగరంలో అరగంట వర్షం కురిస్తే నగరంలోని ఎక్కువగా వాణిజ్యం నడిచే హన్మకొండ చౌరస్తా



రోడ్లు,, అలంకార్ జంక్షన్ రాయపూర, నయీం నగర్ మొత్తం ఒక నీళ్ళ కుంతలాగా మారిపోతుంది. ఈ నగరాన్ని ఒక జీరో రెసిస్ టెన్స్ సిటీ ఆగేనెస్ట్ రెయిన్ గా మార్చిన మాజీ ఏం.ఎల్.ఏ. మీరు మా నాయకుమ్ని విమర్శిస్తారా? ఇదే ఏం.జి.ఏం హాస్పిటల్ లో ఎలుక కరిచి ఒక పేద వాడు చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని పలుకరించిన దాఖాలాలు లేవు.. పలుకరించడం పక్కన పెడితే ఘటన స్థలానికి సందర్శించడానికి కూడా వెళ్ళని మీరు మాట్లాడం ఏంటో ? మాజీ ఏం.ఎల్.ఏ. కుట్రపూరిత స్వార్ధ రాజకీయాలకు మున్సిపాలిటి ని వాడుకొని దాన్ని ఈనాడు భ్రష్టు పట్టించింది మీరు కాదా ప్రశ్నించారు..?మాజీ కార్పొరేటర్లు బోడ దిన్నా మాట్లాడుతూ.. మాజీ మంత్రి, ఏం.ఎల్.ఏ. ని ఇక్క 4 సార్లు ప్రజలు ఎన్నుకుంటే ఈ నగరాన్ని భుకబ్జాలు వ్యాపారాల స్వలాభం కోసం ఈ నగరాన్ని అస్తవ్యస్తం చేసాడు. గత ప్రభుత్వం చేపట్టిన మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ కు 1100 కొట్లు అనుకుంటే హుటా హుటిన ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా దాన్ని 1700 కోట్లకు పెంచారు. ఏకంగా 52 శాతం టెండర్ కాస్త పెంచారు. వాస్తవానికి ఈ రోజు వరకు ముల్టీ స్పెషాలిటి జరిగిన విలువ కేవలం 700 కోట్లు మాత్రమే మరి విగతా 1000 కోట్ల నిధులను మాజీ ఆర్ధిక మంత్రి స్వంత నియోజకవర్గానికి నిధులు మల్లిన్చు కున్నది నిజం కాదా ? ఇది మీ చేతకాని తనం కాదా ? ఎనాడైన మీరు మీ పార్టీ అధినేతతో జిల్లలో ఉన్న సమస్యలు అతని దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేసారా, ఈ విషయంపైనే కదా మొన్న ముఖ్యమంత్రి హాస్పిటల్ సందర్శించి అధికరులుపై మండడిపడ్డది అప్పుడే మర్చిపోయారా.. హన్మకొండ, వరంగల్, కాజిపేట నగరం అభివృద్ధిపై కు కుట్ర పన్నింది మీరు కాదా ? అదే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గెలిచినా మూడు నేలలకే ప్రజా శ్రేయస్సు ప్రధమ లక్షణంగా, భుకబ్జకు గురైన నయీం నగర్ పెద్ద మోరి నాలను ప్రక్షాళన చేస్తోంది మీరు చూడటం లేదా ? 10 సంవత్సరాల్లో ఒక్క పేద వానికైనా డబల్ బెడ్ రూమ్ ఇచ్చావ ? లేకుంటే మీ కాంట్రాక్టర్ కు బేరం కుదర లేదా ? టెక్స్టైల్ పార్క్ కు శంకుస్థాపన చేసి నేటికి 7 సంవత్సరాలు దాటినా ఇంకా ఎందుకు నోచుకోలేదు. ఇది మీ చేతకాని నాయకత్వపు లక్షణం కాదా..? ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి మీద అనేది మీకు మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. కలెక్టర్ ఆఫీస్ గురించి మాట్లాడుతున్నారు, అది ఏమైనా మీ బిఆర్ఎస్ పార్టీ ఫండ్ తో కట్టారా లేక కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో వచ్చిన కమీషన్ డబ్బులతో కట్టారా ? అది ప్రజా డబ్బులతో కట్టారు గుర్తు పెట్టుకో ండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే నగారాభివృద్ధికి బీజం పడింది. ఇది మీరు గుర్తు పెట్టుకోవాలి. 2050 మాస్టర్ ప్లాన్ డిపిఆర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్,, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ ప్రతి పదనాలు సిద్ధం అయ్యాయి. అది గుర్తు ఉంచుకొని నోరు దగ్గర పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఎనుగల మనసా రామ్ ప్రసాద్, దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్ మాజీ కార్పొరేటర్లు అబూబాకర్, తాడిశెట్టి విద్యా సాగర్, నసీం జహాన్, వీరగంటి రవీందర్, ఏ. నాగరాజు, స్వామి చరణ్, నాయకులూ బిన్నీ లక్ష్మణ్, మొహమ్మద్ నసీర్, ఎస్. కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి..

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




**హనుమకొండ ప్రతినిధి: జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరుతూ సోమవారం హనుమకొండ గ్రంధాలయం ముందు దగ్గర ఏబిఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి డీఎస్సీ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షలు వాయిదా వేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు డీఎస్సీ ఉద్యోగాలు తక్కువ వేయడం చాలా బాధాకరమని తక్షణమే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా గ్రూప్ 2,3 ఉద్యోగాలను ఎక్కువగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార సురేష్, ఏ బి ఎస్ ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్, లక్ష్మణ్, సాయి కిరణ్, నవ్య, వెంకటేష్, ప్రసన్న, ప్రవళిక, సత్య, అనిల్, సురేష్, మమత, రమ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో వినతులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



హనుమకొండ ప్రతినిధి, జులై 1 (పీసీడబ్ల్యూ న్యూస్): ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై కలెక్టర్ స్వయంగా ప్రజల నుండి వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సంభందిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధ, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాదు ముఖ్య మంత్రి ప్రజావాణి నుండి స్వీకరించిన జిల్లా కు చెందిన అర్జీలు సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 132 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. వాటి వివరాలు: రెవెన్యూ శాఖకు సంబంధించి 85, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ -6, ఉపాధి శాఖ 6, లీడ్ బాంక్ 4, డిఆర్డిఓ-4, డిపిఓ-4, డిటీడీఓ 3, 20 దరఖాస్తులు పలు శాఖలకు సంబంధించినవి స్వీకరించడం జరిగింది. ఈ ప్రజావాణిలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసెల్య దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనో మహొత్సవంలో పెద్దఎత్తున మొక్కలు నాటండి

- సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వన మహొత్సవంలో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటుటకు పటిష్ట కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో వరంగల్ జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ తో కలిసి సంబంధిత అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా వన మహొత్సవంలో భాగంగా ఈనెల 7వ తేదీలోగా పెద్దఎత్తున సామూహికంగా మొక్కలు నాటుటకు కొన్ని అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకొని సిద్ధంగా ఉండాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు కెనాల్, చెరువు గట్లు, అటవీ తదితర ప్రాంతాలను శాఖల వారీగా గుర్తించి నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచుకోని గుంతలు త్రవ్వి సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిడ బ్ల్యూ ఎంసీ ఉప కమిషనర్ కృష్ణ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ సదానందం, డిపిఎం రేణుక, డిప్యూటీ డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల నిశ్చితార్థం వేడుకల్లో పిఆర్‌టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేష్

- ఘనంగా ఏ ఈ మహమ్మద్ షఫీయుద్దీన్ కుమారుని నిశ్చితార్థ వేడుకలు
- ముఖ్య అతిథిగా పిఆర్‌టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేష్

**హనుమకొండ ప్రతినిధి, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని స్వర్ణ పాలేష్ లో అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ షఫీయుద్దీన్ కుమారుని నిశ్చితార్థం (రసం) వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తన బాల్య మిత్రుని కుమారుని నిశ్చితార్థం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకర్ వెంకటేష్ వేడుకల్లో పాల్గొనగా, ఏ ఈ మహమ్మద్ షఫీయుద్దీన్, ఆర్కే వెంకటేశును ఆప్యాయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్కే వెంకటేష్ నూతన వధూవరునికి శాలువాతో సన్మానించి తన ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వెంకటేష్ బాల్యమిత్రులు, పి ఆర్ టి యు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ నాయకులు, టీఎన్జీవోస్ ఉద్యోగులు, ముస్లిం సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
- ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ల్యాదల్లా శరత్



**హనుమకొండ ప్రతినిధి, జులై 1 (పీసీ డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి డి. పార్ధ సారథి, ల్యాదల్లా శరత్ అన్నారు.సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శారద దేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. పార్ధ సారథి, ల్యాదల్లా శరత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల పై చిలుకు కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు చదివిన కళాశాలలో తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, దీనిద్వారా ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మౌటం శివ కుమార్ సంతోష మేకల అభిరామ్ ప్రభాస్ రాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాల కింద తెలంగాణలో తొలి కేసు నమోదు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త చట్టాల కింద తెలంగాణలో తొలి కేసు నమోదు దేశ వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కొత్త నేర, న్యాయ చట్టాల కింద తెలంగాణలో తొలి కేసు నమోదైంది. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్త చట్టాల ప్రకారం సెక్షన్ 281 బీఎన్ఎస్, ఎంవీ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్‌ను డిజిటల్‌గా నమోదు చేశారు.

# నూతన విద్యాశాఖ అధికారిగా రాజేందర్..

**చిట్యాల, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా రాజేందర్ నియమితులైన సందర్భంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సంఘం TRSMA అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య సంపత్ రావు గౌరవాధ్యక్షులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ భూపాలపల్లి ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రమేష్ జి సతీష్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఫిరోజ్ ట్రెజరర్ జోసెఫ్ జిల్లా ఈసీ సభ్యులు.భాను అశోక్ విక్టర్ రాజు వరప్రసాద్ కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.



# సీనియర్ ఉర్దూ లెక్చరర్,ముహమ్మద్ నసీరుద్దీన్‌కు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు




**కరీంనగర్ టౌన్, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జూనియర్ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ లో ఉర్దూ సీనియర్ లెక్చరర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న ముహమ్మద్ నసీర్‌ఉద్దీన్‌కు,కాలేజీ, స్టాఫ్ లెక్చరర్స్ అందరూ కలిసి వారు,వారి సతీమణి కు పూల దండాలూ,శాలువాలు,వేసి స్వీట్స్ పంచుతూ వారి సేవలను గుర్తు చేస్తూ వీడ్కోలు జరుపు కున్నారు.

# భవిష్యత్తు తరాలకు దిక్సూచి అంబేద్కర్

● డిక్కీ నేషనల్ కోఆర్డినేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్




**టేకుమట్ల, 01(పిసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో డాక్టర్ భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ డిక్కీ నేషనల్ కోఆర్డినేటర్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు అదేవిధంగా అంబేద్కర్ విగ్రహ దాత డాక్టర్ నవీన్ ను, జడ్పిటిసి పులి.తిరు పతిరెడ్డిని సాలువుతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. డిక్కీ నేషనల్ కోఆర్డినేటర్, మాతృశ్రీ పౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ భావి భారతానికి దిక్సూచి, ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని నే టి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు సూచించారు. జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి గర్మిళ్లపల్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మేన్ దాసరపు సదానందం, రేణికుంట్ల శంకర్ , రేణికుంట్ల సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి సెంటర్లను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**బయ్యారం, జులై 1 (పిసీ డబ్ల్యూ న్యూస్):**జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంగా బయ్యారం మండల కేంద్రంలో అంగన్ వాడి సెంటర్లలోని పిల్లలకు,బాలింతలకు, గర్భిణీలకు పంపిణి చేసే న్యూట్రేషను ఫుడ్ ను మండల ఎంపిడిఓ శ్రీనివాస్ రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ప్రతినెల 1వ, తేదిన అంగన్ వాడి సెంటర్లకు వచ్చే న్యూట్రేషను ఫుడ్ ఏ విదంగా ఉంది,సక్రమంగా బాదితులకు పంపిణీ చేస్థున్నారా లేదా అన్న విషయాలపై పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ తనిఖీలలో జగ్గు తండా 1వ,అంగన్ వాడి సెంటరు,బయ్యారం 7వ, సెంటర్లో విహెచ్ఎస్ఎన్ డి ప్రోగ్రాంను పరిశీలించారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీ,పంచాయతీ సెక్రెటరీలు శ్రీధర్, ఎమ్ఎల్ హెచ్ పిడిఓ, ఏఎన్ఎం,స్కూల్ టీచర్, బయ్యారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడి టీచర్లు ముకుంద,లలిత,గ్రామ పెద్దలు,గర్భిణీలు,బాలింతలు ఆశా కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● కార్మికుల సమస్యలపై ప్రచారంని ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న




**భద్రాద్రి కొత్తగూడెం, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని వారి జీతాల పట్ల స్పష్టమైన జీవోని విడుదల చేయాలని సీఎం పిఎఫ్ స్లిప్పులను ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 నుంచి జూలై 5 వరకు వివిధ డిపార్ట్మెంట్లలో ప్రచారం చేయాలని ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెం రైటర్ బస్తీలో ఈరోజు ప్రచారంను సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎస్సిసిడబ్ల్యూఎస్ సి సి డబ్ల్యూ యు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ప్రారంభించారు. ఈ ప్రచారం కు కొత్తగూడెం రీజయన్ అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జున అధ్యక్షత వహించగా కామ్రేడ్ ఆకుల వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి ఉందని సుప్రీంకోర్టు తిరుపులో భాగంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన అమలు చేసే పరిస్థితిలో లేదని, సీఎం పీఎఫ్ స్లిప్పులను ఇప్పటివరకు ఇవ్వలేదని మైనింగ్ యాక్ట్ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు స్పష్టమైన జీవోను తీసుకురావాలని వారన్నారు. అన్ని రంగాలలో కాంట్రాక్ట్ కార్మికులకు ఒక స్పష్టమైన జీవోలు ఉన్నప్పటికీ సింగరేణి పరిధిలో ఒక స్పష్టమైన జీవో లేకపోవడంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తూ పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే ఊరుకునేది లేదని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 18 రోజుల సమ్మె కాలంలో మేము అధికారంలోకి వస్తే సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీ నిలబెట్టుకోవాలని వారు కోరారు. వందల కోట్ల లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఎందుకు బోనస్ లు, జీతాలు పెంచడం లేదో అర్థం కావడం లేదని వారు అన్నారు. సింగరేణి లాభాల బాటతో వెలుగులు చిమ్ముతున్న వేతనాల విషయంలో కాంట్రాక్ట్ కార్మికులకు చీకటినే సింగరేణి మేనేజ్మెంట్ చూపిస్తుందని వారు తెలియజేశారు. గతంలో కోల్ మైన్స్ మొత్తం ఒకటే వేతనం ఇవ్వాలని తీర్మానం చేస్తే సంతకాలు పెట్టినా ఈ మేనేజ్మెంట్ ఎందుకు వాటి అమలుకు ఫోన్ కోవడం లేదు కార్మికులకు చెప్పాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి ప్రభుత్వం ఇరువురు కలిసి చర్చించుకొని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఒక స్పష్టమైన జీవోలను తీసుకురావాలని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ని కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని లాభాల బోనస్ లో వాటా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కొంతమంది కాంట్రాక్టర్లు జీతం స్లిప్పులు కూడా ఇవ్వడం లేదని ఎక్కువ మందిని పెట్టుకొని కార్మికులని బెదిరింపులకు గురి చేస్తున్నారని సరిపడా పని ఇవ్వడం లేదని వారన్నారు తక్షణమే సింగరేణి కాంటాక్ట్ కార్మికులను సమస్యలను పరిష్కరించాలని జరుగుతున్న ప్రచార జాతలో కార్మికులంతా కలిసి రావాలని ఎమ్మార్వోలకి ఆర్డిఓ లకి కలెక్టర్లకి జిఎం లకి ఇచ్చే వెంటి పత్రాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు కొత్తగూడెం ఏరియా నాయకులుకృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, భగవాన్, శ్రీనివాసరావు, సంధ్య, వీరమ్మ, లక్ష్మీ , కళ్యాణి, పద్మ , దేవీ నర్సమ్మ ,అరుణ ,రాదక్క తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గణాంకదర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా, జూలై 01:(పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లా గణాంకదర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022-23) పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.ప్రొఫెసర్ పి.సి. మహలనోబీస్ జయంతి జూన్ 29న సందర్భంగా సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గురించి యువతలో అవగాహన కల్పించడానికి జాతీయ గణాంకాల దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవాన్ని 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా జిల్లా గణాంకదర్శిని పుస్తకం ఆవిష్కరించా మని అన్నారు.సమాజంలో మ్యాక్రో, మైక్రో స్థాయిలో సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు గణాంకాలు కనీస అవసరం అవుతాయని, గణాంకాలను వినియోగించే మనం వివిధ పాలసీలను రూపొందించడం జరుగు తుందని అన్నారు. గణాంకదర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు.పెద్దపల్లి గణాంక దర్శిని పుస్తకం సాధారణ ప్రజలు, ప్లానర్స్, పరిపాలన, రీసెర్చ్ స్కాలర్లకు వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు రూపకల్పన చేయుటకు ఉపయోగపడుతుందని, దీన్ని రూపొందించేందుకు సహకరించిన జిల్లా అధికారులకు, రూపొందించిన ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ కి, వారి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో సి.పి.ఓ. కార్యాలయంలో పిసి మహలనోబీస్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, జిల్లా అధికారులు, ఉపగణాంక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలి

● కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడెం క్లబ్ వేదికగా సోమవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్ మేళకు ముఖ్య అతిథిగా స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇటువంటి జాబ్ మేళాలు ఉపయోగించుకొని తద్వారా అందినటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ఇటువంటి ఆలోచనలను సాదరంగా మేము ఆహ్వానిస్తున్నామని నిరుద్యోగ యువత కోసం ఈ యొక్క ప్రాంతంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి ఇక్కడ ఉన్నటువంటి నిరుద్యోగ యువత ఒక దారి చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ల ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ విశ్వనాథంకు విప్లవ జోహార్లు



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎల్ విశ్వనాథం ఈరోజు ఉదయం సిద్దిపేటలో అకస్మాత్తుగా స్ట్రోక్తో చనిపోయారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం విప్లవోద్యమానికి తీవ్రమైన నష్టం. వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలియజేస్తున్నాం. కామ్రేడ్ విశ్వనాథం ఇల్లందు మండలం రొంపేడులో జన్మించి పార్టీ కార్యకలాపాల కోసం పార్టీ ఏ పని చెప్పినా క్రమశిక్షణతో పని చేసేవాడు. పార్టీ కోసం ప్రాణమిచ్చే కమిట్మెంట్ కలిగిన వాడు. కామ్రేడ్ విశ్వనాథం అనేక నిర్బంధాలను కేసులను ఎదుర్కొన్నాడు. ఆ క్రమంలోనే ఇల్లందులో బొల్లెద్దుల ఆనందు మర్డర్ కేసులో పాల్గొన్నారు. ప్రగతిశీల యువజన సంఘంలో ప్రారంభమైన తన జీవితం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు వారికి తీసుకొచ్చింది. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా ఆర్థిక సమస్యలు వచ్చినా మడమతిప్పని విప్లవకారుడు. పార్టీ పనిలో భాగంగా ఇల్లెందు నుంచి కొత్తగూడెం పార్టీ పనిమీద పంపిస్తే కొత్తగూడెంలోనే ఉంటూ పార్టీ యూనియన్ బాధితులు చూస్తున్నాడు. కామ్రేడ్ విశ్వనాథం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే విశ్వనాథం ఆ చిరునవ్వు వెనకాల అనేక బాధలను దిగమింగేవాడు ఎవరితో పాలుపంచుకునే వాడు కాదు రాజకీయాలలో రాజీలేని పోరాటం చేసేవాడు ఆ క్రమంలోని అందరికీ అజాతశత్రువుగా నిలిచిపోయాడు.కామ్రేడ్ విశ్వనాథ అన్నకు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నుంచి తెలియజేస్తున్నాం వారి ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిస్తున్నాం. కామ్రేడ్ విశ్వనాథం కు జోహార్లు తెలియజేస్తున్నాం.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ హరి ప్రసాద్ , కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు ల పదవి విరమణ సందర్భంగా జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించే అధికారులకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ అధికారులు సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచలు ఎదిగారు అని, ఈ అధికారులను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు పని చెయ్యాలని కోరారు. సీనియర్ అధికారులు జూనియర్ లకు ఏళ్ల వేళలా అండగా నిలవాలని వారి విలువైన సూచనలు సలహాలు అందించాలని అన్నారు. అధికారులు వారికి అప్పజెప్పిన కార్యక్రమాలను సకలం లో సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్త (లోకల్ బాడీస్) , వెంకట్ రెడ్డి (రెవెన్యూ) , డి.ఆర్.ఓ గణేష్ , ఆర్.డి.ఓ వెంకటేష్ , జిల్లా అధికారుల సంఘం రాం రెడ్డి , ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్ , జిల్లా ఉన్నత అధికారులు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





# బయ్యారం పెద్ద చెరువు కాలువలకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి

● సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యుడు మండ రాజన్న



**బయ్యారం, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రం వేజెళ్ల సైదులు రావు భవనంలో సోమవారం సిపిఎం మండల కమిటీ సమావేశం చంటి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిం చారు. చెరువు ప్రధాన కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.రైతుల,రాజకీయ పార్టీల ఆందోళన మేరకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం నాట్లు వేసే సమయంలో కాలువల మరమ్మతులకు కొద్దిపాటి నిధులు విడుదల చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నాయని ఆరోపించారు.దీనివల్ల ఆయకట్టు చివరి రైతులకు సక్రమంగా నిరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాక పంట నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాలువ మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి నంబూరు మధు మాట్లాడగా నాయకులు యాకూబ్, తిరుపతిరావు, మోహన్,రావు,పురుషోత్తం,శిలార్,వెంకన్న, తదితరులు ఉన్నారు.

## దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



**బయ్యారం, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):**దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే ప్రదర్శన, సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బయ్యారంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1940 దశకంలో తెలంగాణ మాగాణం,ఎట్టి బతుకుల నుండి మట్టి మనుషులను మహావీరులుగా మలిచిందని,నిజాం రాచరికపు వ్యవస్థలకు నాడు భూస్వామ్య వ్యవస్థ పునాదిగా ఉండేదని, సాయుధ పోరాటం ద్వారా ఆ వ్యవస్థను కూలదోయ వచ్చని, నాటి పోరాటం ద్వారా దేశ్ముఖ్ లు,భూస్వాములు గడీల నుండి పరారయ్యారని,ఈ సాయుధ పోరాటంలో మొదటి అమర వీరుడగా నిలిచాడని వారి సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాకన్న,ఊకే పద్మ,సబ్ డివిజన్ నాయకులు రామగిరి బిక్షం,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్,పార్టీ నాయకులు బిరెడ్డి సంగన్న,వీరబోయిన ఐలయ్య, కూనూరి యుగేందర్, కొదుమూరి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..

**సుల్తానాబాద్, జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు,సిబ్బందికి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ మాటేటి సంజీవ్ కుమార్,వలస నీలయ్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారని తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని అలాగే వైద్యరంగంలో భారతదేశం సాధిస్తున్న గొప్ప ప్రగతిని రోగుల కోసం నిరంతరం కృషి చేస్తున్న వైద్యుల పట్ల నమ్మకాన్ని వారి సేవల యొక్క అత్యుత్తమ స్వరూపాన్ని గౌరవించాలనే సదుద్దేశంతో క్లబ్ సభ్యులందరి తరపున వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ వైద్యుల యొక్క సేవలను గుర్తిస్తూ లయన్స్ క్లబ్ వారు సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, కార్యదర్శి పిట్టల వెంకటేష్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు పల్ల అనిల్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్ కుమార్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీధర్, రామ్మోహన్, తనూజ, వెంకటేష్, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధ్యత బాలుడికి వైద్య సహాయం

● స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లో తనను కలవలేకపో యిన క్యాన్సర్ బాధిత బాలుడు మహమ్మద్ అదిల్ అహ్మద్ ఉదంతంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పందించారు. తక్షణమే వైద్య సహాయం అందించాలని సీఎంవో అధికారులను ఆయన ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాలుడి కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడారు. నెల రోజుల క్రితం అదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కి లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితి పై వేముల శ్రీనివాస్ ఆరా తీశారు. సీఎంఆర్ఎ ఫ్ ద్వారా కావాల్సిన మరింత సాయం అందిస్తామని ఆయన అదిల్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# అమల్లోకి కొత్త నేర, న్యాయ చట్టాలు

● వరంగల్ పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝూ



**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవస్థను సంస్కరించడానికి, కొత్తగా రూపొందించిన మూడు చట్టాలైన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బీఎస్ఏ) సోమవారం నుండి ఈ కొత్త నేర, న్యాయ చట్టాలు అమలులోకి వస్తాయని వరంగల్ పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. సోమవారం నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం పై పోలీస్ కమిషనరేట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ఆఫ్ 1872 స్థానంలో ఈ చట్టాలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. అప్పటికే కొత్ చట్టాలపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం నుండి కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో కొత్త చట్టాలతో కూడి సెక్షన్లతో ఫిర్యాదు నమోదు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సీసీఆర్ బీ ఏసీపీ దేవిడ్ రాజు, ఇన్ స్పెక్టర్లు పుల్లాల కిషన్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

● పూజలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

● ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి



**సుల్తానాబాద్, జులై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో 15వ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి ఆలయంలో వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం నిర్వహించారు. సాయిబాబాకు పల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేపట్టారు పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు చేరుకొని సాయిబాబా ప్రత్యేక భజనలు నిర్వహించారు. సాయిబాబాను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ అర్చక బృందం ప్రత్యేక ఆశీర్వచనం అందించి సన్మానించారు. మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ కలెక్టర్ ఉమా రాణి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు ఆశీర్వచనం అందించగా స్థానిక రైస్ మిల్లర్ యజమాన్యం డిప్యూటీ కలెక్టర్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం సాయిబాబా రథోత్సవం మహిళ భక్తుల కోలాటాల తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగునూరి అశోక్ కుమార్, ఎడవల్లి రాంరెడ్డి, పల్ల మురలీధర్ మాధురి, మాధురి ప్రసాద్, చకిలం మారుతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, జూలూరి అశోక్, సంజీవ్, వైకుంఠం, పల్ల కిషన్, బుర్ర శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, పెగడ చందు, తుమ్మ రాజ్ కుమార్, శెట్టి శ్రీనివాస్, బొమ్మిదేని రాజేష్, వెంగళ గిరి, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పలువురు పాల్గొన్నారు.



## టేకుమట్ల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

● ప్రజల నుండి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన తాహసిల్దార్ విజయలక్ష్మి ● దళారులు లేకుండా నేరుగా దరఖాస్తును సమర్పించు కోవాలని ప్రజలకు సూచన




**టేకుమట్ల, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సోమవారం టేకుమట్ల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తహసిల్దార్ విజయలక్ష్మి నిర్వహించారు. ఈ ప్రజావాణి లో టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజల నుండి వారి సమస్యల యొక్క దరఖాస్తులను స్వీకరించారు. తాహసిల్దార్ విజయలక్ష్మి తో పాటు ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేష్, ఏపీవో మాధవి, ఆర్ఐ సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ బాబు, కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,జులై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిరి మహేందర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నాడని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని సాయిరి మహేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మహేందర్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, దామోదర్ రావు, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, ముస్తాల రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లు ప్రయాణికుల పాట్లు



**కరీంనగర్ టౌన్, జూలై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోనీ రోడ్లు అద్వనంగా తయారయ్యాయి, గంధిరోడ్డు సైన్సు వింగ్ జూనియర్ కళాశాల, వికలాంగుల వసతి గృహం ముందు పెద్ద గుంత అయినది, ఇటు నుండి వెళ్ళే వాహనాలు ఆక్సిడెంట్ కి గురవుతున్నాయి, స్థానికులు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని అంటున్నారు, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అని స్థానికులు చెబుతున్నారు.

## గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తున్న చిట్యాల ఎస్ఐ జి శ్రావణ్ కుమార్

**చిట్యాల, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం వేములపల్లి గ్రామంలో గుత్తికొండ లక్ష్మి ఓదెలు స్మారకార్థం జిల్లాస్థాయి బాల్ బ్యాట్మెంటల్ టోర్నమెంట్ నిర్వహించగా నైన్ పాక గ్రామానికి చెందిన బాల్ బ్యాట్మెంటల్ టీం ప్రథమ బహుమతి గెలుపు పొందారు ప్రథమ బహుమతి పొందిన టీంను చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ అభినందించారు.ఆయన మాట్లాడుతూ చదువుతో పాటుగా క్రీడల యందు కూడా ప్రావీణ్యం ఉండాలని ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్రస్థాయిలో క్రీడలలో ప్రదర్శనలు చేయాలని అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరిక దారుఢ్యానికి మరి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి అందువల్ల క్రీడ స్ఫూర్తితో వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగపరంగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు గూట్ల తిరుపతి, నక్క రవి , అందుగుల రాజు , మోహన్ , వెంకటేష్ , శ్రీధర్ , సిరాజ్ , రంజాన్ , జంపన్న మరియు బాల్ బ్యాట్మెంటల్ టీం యూత్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్లకు ఘన సన్మానం



**రామడుగు, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా వైద్యులు మాధురి మౌనిక పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది.కమలాకర్ మాట్లాడుతూ మన ప్రాథమిక వైద్య అధికారులు సిబ్బంది అందరి సహాయ సహకారంతో 24 గంటలు మెరుగైన వైద్యం అందించడంతో గతంలో మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు కాయకల్ప అవార్డు రావడం ఎంతోమంది వైద్య సిబ్బందికి ఉత్తమ అవార్డులు రావడం జరిగింది. ఇంకా ఉత్తమమైన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు ఎల్లవేళలా ఉండాలని ఆశిస్తున్నామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, టిఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు బుదారపు కార్తీక్, యువజన నాయకులు సిరిపురపు గంగరాజు,కొలిపాక ప్రవీణ్, కొలిపాక అజయ్ కుమార్ ప్రవీణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు నివాళులర్పించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న



**రామడుగు, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి దశదినకర్మకు కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న హాజరు అయి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరిపెడలో రోగులకు పండ్లు పంపిణీ



**మరిపెడ,జులై 1(పిసీడబ్ల్యూ న్యూస్):** మరిపెడ పట్టణంలో టీవీ5 అధినేత బి.ఆర్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం టీవీ5 చైర్మన్ బీఆర్కె నాయుడు పుట్టినరోజు సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి, రోగులకు పండ్లు,బ్రెడ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవి, డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గండి విష్ణు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్,కోశాధికారి మారం అనంతరాములు, మహేందర్ బాప్పంగు సోమన్న, చింత వెంకన్న,బింగి రమేష్, ఉప్పల రమేష్,రెడ్డి,పాషా,గంధసిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న మహాజన సభ సమావేశం

● పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి

**చిట్యాల, జులై 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిట్యాల రైతు వేదిక ఆవరణలో ఈనెల 3న మహాజన సభ సమావేశం నిర్వహించినట్లు చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి తెలిపారు చిట్యాల రైతు వేదిక మహాజన సభ సమావేశం ఇందుకు ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి మరియు మండల వ్యవసాయ అధికారి హాజరవుతున్నట్లు తెలిపారు. కావున రైతు భరోసా రైతు బంధు పై సలహాలు సూచనలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపియ్యనున్నట్లు తెలిపారు పిఏసిఎస్ పాలకవర్గం సభ్యులు సంఘ సభ్యులు రాగలరని ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.



# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

● ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు తప్పనిసరి ● ప్రతీ స్కూల్ బస్ ఫిట్నెస్ ఉండాలి ● ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని



**భూపాలపల్లి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాంటించే అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సందాని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా టాటా మ్యాజిక్ లో ఆటోలల్లో విద్యార్థుల తరలింపుకై ప్రోత్సహించొద్దని పేర్కొన్నారు. కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే విధుల్లో చేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్, స్కూల్ బస్సు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించే లేదని ఆయన స్పష్టం చేశారు. స్కూల్ బస్సులకు ఏలాంటి ప్రమాదాలు జరిగినా డ్రైవర్, సంబంధిత యాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కును కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాల యజమానులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

## లంబాడి తండా గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని కలిసినా సామాజిక కార్యకర్త రంగ ప్రశాంత్



**బెల్లంపల్లి, జులై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెల్లంపల్లి మండలంలోని లంబడితాండ నూతన, ఏకగ్రీవ గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని లంబడితాండ గ్రామం ఏర్పాడి దాదాపు 100 సంవత్సరాలు గడిచిన, 5 సంవత్సరాల కిందట గ్రామ పంచాయతీ అయినప్పటికి గ్రామ సమస్యలు పరిష్కారం కాలేదాని కనీసం ఇప్పటి వరకు అంగన్ బాడి లేక అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని తెనుగూడెం, లంబడితాండ గ్రామలకు శాశ్వాత భవన్నా నిర్మించాలని కోరటంతో పాటు, గ్రామలలో సరిపడు CC రోడ్డు లేక వర్షకాలం ఇబ్బందులకు గురి అవున్నారు. దయచేసి లంబడితాండ తెనుగూడెం గ్రామలకు CC రోడ్డులను కేటాయించాలని, గ్రామ పంచాయతికి క్రీడ ప్రాంగాణం మరియు ఓపన్ జిమ్ ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ అదికారులు గ్రామాన్ని ఎప్పుటికప్పుడు సందర్శించి గ్రామలలోని మౌలిక సదుపాయాలు కల్పించుటకై చర్యలు తీసకోవాలని కోరటం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ప్రజలు తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలి ● ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా తగు చర్యలు చేపట్టాలి:కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వానకాలం మొదలైనందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో సీజనల్ వ్యాధులు, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలుషిత నీరు, కలిషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, కామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తులు వాంతులు, వరోచనాలు సంబవిస్తాయని తద్వారా అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు.ప్రధానంగా ఆరు శాఖల అధికారులు గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలలో నీటి కులాయిలు వద్ద నీరు నిలవడం, మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో చదివే పిల్లలకు శుభ్రంగా చేతులు కడుక్కోవడం , మరుగుదొడ్లను వినియోగించడం గురించి అవగాహన కల్పించాలని అంగన్వాడీలలో, పాఠశాలలలో వంటలు వండే వారు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలలలో నీటి కలుషితమై డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని గ్రామస్థాయిలో ఆశ వర్కర్ల ద్వారా డయేరియా సోకిన వ్యక్తులు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు అలాగే తక్షణమే సమీపంలోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఓఆర్ఎస్, జింకు ట్యాబ్లెట్లు వినియోగం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, పరిస్థితి సాధారణ స్థాయికి వచ్చే వరకు నిరంతర పర్యవేక్షణ, వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నారాయణరావు, సంక్షేమ అధికారి అవంతిక, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈఓ రాజేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలపై ఆరోపణలు చేయడం తగదు

● గోశాలలో ఉండేవి వృద్ధ గోవులు మాత్రమే...





**పాలకుర్తి, జులై 1 (పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో ఉన్న గోశాల గత 11 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ గోషాలలో 25 గోవులతో ప్రారంభించి నేటికీ అవి వంద గోవులు అయ్యాయని గత నెల బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసులు పట్టుకున్న గోవుల సంఖ్య 90 కావటంతో మరో ప్రాంతంలో వాటిని ఉంచడం జరిగిందని గోశాల నిర్వహణ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం గోశాలపై ఆరోపణలు చేసిన వారు ఈ ప్రాంత వాసులు కాదని అన్నారు గోశాలపై వచ్చిన అసత్యపు ప్రచారాలపై సోమవారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి గోశాలలో ఉన్న ఇబ్బందులను అలాగే వాటికి ఎంతగానో సేవలు చేస్తున్నామని పత్రికా సమావేశంలో చక్రపాణి వెల్లడించారు. వర్షాకాలంలో గోవులు నివసించే ప్రాంతంలో బురదమయంగా మారి అనేక ఇబ్బందులు పడుతున్నయనీ అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు గోశాల నిర్వాహకుల సేవలపై బురద చల్లే విధంగా అదే పనిగా ఇతర ప్రాంత వాసులు గోశాలను అప్రతిష్ట పాలు చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని అన్నారు. గోశాలలో ఉన్న గోవులు మొత్తం ఆరోగ్యంగానే ఉన్నాయని స్వచ్ఛందంగా సేవ చేసేందుకు పశు వైద్యుడు ఒకరు నిరంతరం గోశాలను సందర్శిస్తూ వాటి ఆరోగ్యం పట్ల అనేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు మచ్చ సురేష్ చక్రపాణి ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ సమ్మయ్య అభినందన, సత్కార మహోత్సవం

● ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చిందు యాక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య అభినందన సత్కార మహోత్సవంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, బాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడాల హరికృష్ణ తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా గడ్డం సమ్మయ్య ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... అప్పిరెడ్డిపల్లి అనే చిన్న కుగ్రామం లో పుట్టి చిందు యాక్షగానం కలను దైవంగా భావించి జీవిస్తున్న గడ్డం సమ్మయ్య ని గుర్తించి పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నా చిరకాల మిత్రుడు గడ్డం సమ్మయ్య పద్మశ్రీ పురస్కారం అందుకోవడం, ఈ రోజు మనందరి చేత సన్మానం అందుకోవడం నాకు చాలా గర్వాంగా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని రకాల కళాకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణిలో పేద కళాకారులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని, జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలతో మాట్లాడి నియోజకవర్గానికి 200 ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కళాకారులలో చాలా మంది నిరుపేద కుటుంబాలే ఉన్నాయని అన్నారు. యాక్షగానాన్ని వృత్తిగా చేసుకొని జీవిస్తున్న వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ కార్యక్రమం ఉన్న కళాకారులకు అవకాశం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ రోజుల్లో టెక్నాలజీ బాగా పెరిపోయిందని, కథలు వినే ఓపిక తగ్గిపోయిందని తెలిపారు. అందులో ఉండే మాధుర్యం అనుభవిస్తేనే తెలుస్తుంది. కాబట్టి కళాకారులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కళాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్అండ్‌టీ మెట్రోకు గోల్డెన్ పీకాక్ అవార్డు

**హైదరాబాద్,జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహానగరంలో మెట్రో రైలు సేవలను అందిస్తున్న ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థకు గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. బెంగళూరులో ఇటీవల నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ 25వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స ఆన్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ కార్యక్రమంలో పురస్కారాల ప్రధానం జరిగింది. ఈ సందర్బంగా ఎల్ అండ్ టీ మెట్రో ఎం.డీ, సీఈఓ కేవీబీ రెడ్డి మాట్లాడారు.అత్యుత్తమ భద్రత ప్రమాణాలు, పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పరిస్థితులను పాటించడానికి ప్రాధాన్యత ఇవ్వడంలో తమ బృందం చేసిన నిరంతరం కృషికి గుర్తింపుగా గోల్డెన్ పీకాక్ అవార్డు వచ్చిందని తెలిపారు. మొత్తం 778 దరఖాస్తులు రాగా అందులో ఎల్ అండ్ టీ మెట్రోకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మునుముందు అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను కొనసాగించడంలో తమ ఉద్యోగులు నిరంతరం చేస్తారని కేవీబీఆర్ పేర్కొన్నారు.

